ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం | 20 | జూన్ | 2024 పేజీలు: 11


## మార్పు... తన మార్క్ పాలనపై పట్టుభిగిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



11

దందాలను, దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు తీవ్ర ప్రయత్నం

అన్ని శాఖలలో ప్రక్షాళన ప్రారంభం

పారదర్శక పాలన కు నాంధి

లంచం లేని పాలన ప్రజలకు చేరువ చేసేందుకు కృషి

### హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా

# తీర్చిదిద్దుతా



126 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన

గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు

రాష్ట్ర నీటిపారుదల, పౌరసర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి..

నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ రఘువీర్ రెడ్డి

హుజూర్ నగర్ జూన్ 19 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి, ఎంపీ రఘువీర్ తో కలిసి పర్యటించారు. పట్టణంలోని ముందుగా రామస్వామి గుట్ట వద్ద కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, ఘనంగా స్వాగతం పలికారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యువకులను వారి ఉద్యోగ కల్పనకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి పోరాడిన యువతీ యువకులను గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు ఉద్యోగ కల్పన చేయాలనే ఉద్దేశంతో ఐటిఐ నిర్మాణాలను చేపట్టిందని దీనిలో భాగంగా హుజూర్ నగర్ నూతన ఐటిఐ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నానని దీని ద్వారా యువతకు ట్రైనింగ్ లు ఇచ్చి పరిశ్రమలలో ఉద్యోగ కల్పనకు వీలవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ పరిధిలో 65 ప్రభుత్వ 225 ప్రైవేటు 290 అందుబాటులో ఉన్నాయని వీటిలో 32 కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కొత్తగా సోలార్ టెక్నీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ టెక్నాలజీ తదితర కోర్సులను కూడా ప్రారంభించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ లలో సుమారు 76,900 సీట్లు ..మిగతా 2లో

---



## కోదాడ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

డ్రగ్స్ రహిత కోదాడగా తీర్చిదిద్దాలి

అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలి

అభివృద్ధికి నా వంతు సహాయ సాకర్యాలు అందిస్తా

మునగాల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

2

### గ్రామస్థాయి నుండే ప్రభుత్వ పథకాలు

## అమలు కావాల్సిన అవసరం ఉంది

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు గ్రామస్థాయిలో సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్

2







2

## వ్యవసాయ పరికరాలు అందేదెప్పుడో?

ఐదున్నర ఏళ్లుగా నిలిచిన పంపిణీ

రైతులకు తప్పని అదనపు భారం చేతులెత్తేసిన వ్యవసాయ అధికారులు

ఆసబ్సిడీపై అందించాలని పలువురు కోరుతున్నారు.



## కోదాడ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**డ్రగ్స్ రహిత కోదాడగా తీర్చిదిద్దాలి**
**అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలి**
**అభివృద్ధికి నా వంతు సహాయ సౌకర్యాలు అందిస్తా**
**మునగాల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

మునగాల జూన్ 19 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యగా అతిథిగా పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి. నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్స్ (ఎన్ ఎ సి) నిర్వహించిన 30 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న 27 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. మండల వ్యాప్తంగా 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ అనే మహమ్మారిని నిర్మూలించడానికి ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై అలసత్వం చేయకుండా మండలంలోని ఏ సమస్య నైనా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అవసరమైన నిధులను కేటాయించి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆమె అన్నారు. మునగాల మండల వ్యాప్తంగా డిసెంబర్ 9న ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు 6.80 కోట్ల నిధులతో బీటీ రోడ్లు బ్రిడ్జిలు నిర్మించడంతోపాటు గ్రామాల లోని బోర్లు రిపేరింగ్ చేయించడానికి నిధులు సమకూర్చామని ఆమె అన్నారు. విద్యా సంవత్సరం మొదలు కావడానికి ముందే స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశామని వీటిని మహిళా సంఘాల ద్వారా సమకూర్చామని ఆమె అన్నారు. మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉన్న సభ్యురాలికి 3/4/ 2024 నుండి 10 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు సభ్యురాలికేదైనా జరిగితే తీసుకున్న లోన్ మాఫీ అయ్యే విధంగా మహిళా సంఘాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మండలంలోని ఎంపీటీసీ లందరికీ ఇదే చివరి సమావేశం అని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి జ్యోతి స్టాలిన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

మొదటి పేజీ తరువాయి...

10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .ఐటిఐ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు అప్రెంటిస్ శిక్షణ ఇచ్చేందుకు ప్రతినెల రెండో సోమవారం వివిధ ప్రభుత్వ ఐటిఐ లలో అప్రెంటిస్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అప్రెంటిస్ శిక్షణ సమయంలో విద్యార్థులకు సుమారు 8 వేల రూపాయల నుండి 11500 రూపాయల వరకు స్టఫ్ అండ్ ఇవ్వడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. హుజూర్నగర్ నందు ఏర్పాటు చేస్తున్న ఐటిఐ లో ఎలక్ట్రిషన్ 40 సీట్లు ,ఫిట్టర్ 40 సీట్లు, డ్రాఫ్ట్మెన్ సివిల్ లో 48 సీట్లు, డీజిల్ మెకానిక్ కోర్స్ నందు 48 సీట్లు, వెల్డర్ కోర్స్ నందు 40 సీట్లు అందుబాటులో ఉంటాయని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు ,టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా ఆధునీకరించడం జరుగుతుందని సుమారు 2,324 కోట్ల రూపాయలతో ఐటిఐ లను



ఆధునికరాణా కార్యక్రమం చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పార్లమెంట్ సభ్యులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు మంచిగా ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించారని ,ప్రభుత్వం ఐటిఐ ల ద్వారా ఉపాధి కల్పనకు అధిక నిధులు వచ్చిందని యువతీ యువకులు ఐటిఐ లను సద్వినియోగపరుచుకోవాలని ఎంపీ తెలిపారు.

హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద సుమారు 40 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఐటిఐ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు దొండపాడు లో 20 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన దొండపాడు లో రెండవ లిఫ్టు ఇరిగేషన్ స్కీము పై రైతులతో చర్చించారు లింగగిరి లో హుజూర్నగర్ నుండి యాతవాకిళ్ళ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అలాగే రోడ్డు విస్తరణ పనులకు 20 కోట్ల రూపాయలతో వ్యయంతో శంకుస్థాపన చేశారు చిల్లేపల్లి సోమవారం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు రోడ్డు విస్తరణ పనులకు 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు చిలుకూరు జెర్రిపోతుల గూడెం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణానికి 16 కోట్లతో శంకుస్థాపన పది కోట్ల రూపాయలతో కీతవారిగూడెం మునగాల కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం అలాగే రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు గణపవరంలో 10 కోట్ల రూపాయలతో కీతవారిగూడెం మునగాల కొత్త డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన సగ డిప్యూటీ డైరెక్టర్ రాజా మున్సిపల్ చైర్పర్సన్ గెలీలి అర్చన ఎంపీపీ జి శ్రీను మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి రైల్వే బోర్డు మెంబర్ నాగన్న శంకర్ నాయక్ ఐటిఐ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండే ప్రభుత్వ పథకాలు అమలు కావాల్సిన అవసరం ఉంది

నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): గ్రామస్థాయి నుండే ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాల్సిన అవసరం ఉందని, ఇందుకు గాను ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామస్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామస్థాయిలో విద్య, వైద్యం, ఆరోగ్యం ఉపాధి హామీ ప్రజా పాలన తదితర అన్ని పథకాలు సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ, మండల స్థాయి టీములపై ఉందని అన్నారు. గ్రామ, మండల స్థాయి టీములు అన్ని అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజాపాలన కు సంబంధించిన అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి పథకం కింద టార్గెట్ తో పాటు, పెండింగ్



లబ్ధిదారులు, వారి జాబితాను ప్రత్యేకంగా రూపొందించాలని, అలాగే మండల స్థాయి టీములు గ్రామ స్థాయి టీములను పర్యవేక్షించాలని, రాబోయే రోజుల్లో ఆయా పథకాల వారీగా సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయి బృందాలను ఆశా వాద దృక్పథంతో తీర్చిదిద్దాలని శానిటేషన్, విద్య సక్రమంగా నడిచేలా చూడడం, అంగన్వాడి ద్వారా పౌష్టికాహారం అందించడం, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందించే సేవలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, ఇతర విషయాలు, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు, వంటి అంశాలపై గ్రామస్థాయిలో పూర్తి సంతృప్తికరంగా పనిచేయాలని, అలాగే మున్సిపాలిటీలలో సైతం ఈ విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు గ్రామ స్థాయి యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని అన్నారు. అధికారులు పూర్తిగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, ఉద్యోగులు ఎవరైనా అనధికారికంగా విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలకు అనుకూలంగా ఉన్న పనులు చేయాలని, ప్రజలతో మంచి సత్సంబంధాలను కలిగి ఉండాలని, అలాగే ప్రజాప్రతినిధులను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజా సంఘాలు, మీడియాను సైతం పరిగణలో తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను చేపట్టడం జరిగిందని ఈ పనులపై శుక్రవారం నుండి ప్రతిరోజు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లతో సమీక్షిస్తానని ఆయన తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## వ్యవసాయ పరికరాలు అందేదెప్పుడో?



నిడమనూరు, జూన్ 19(ప్రజాజ్యోతి): పెట్రోలు, డీజిల్ రేట్లు పెరిగి పోవడంతో వ్యవసాయ యంత్రాలకు అద్దెలు కూడా పెరిగిపోయాయి. దీంతో రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. పంటపై పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన పనిముట్లను సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తూ ఉండేది. కానీ 2018 నుంచి సబ్సిడీ పరికరాలను పంపిణీ చేయడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాక ఇవ్వడం లేదా లేక అధికారుల నిర్లక్ష్యము అనే విషయం అర్థంకాక రైతులు అయోమయంలో ఉన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు 33 శాతం సబ్సిడీలో ప్రభుత్వం నుంచి పొంది సద్వినియోగం చేసుకునేవారు. కానీ 2018 నుంచి వ్యవసాయ శాఖ నుంచి వాటిని నిలిపివేశారు.

**అందాల్సిన సామగ్రి..**

పంటలకు క్రిమి సంహారక మందుల పిచికారీ చేసేందుకు పంపులను పంపిణీ చేశారు.కానీ ట్రాక్టర్లు ఉపయోగించే నాగళ్లు, డిస్కులు, రోటవేటర్లు, గొర్రెలు, నాటు వేసే యంత్రాలు, వరినూర్పిడి యాంత్రాలు, డ్రమ్ సీడర్లు, ఇతర ఆధునిక యంత్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

-ఐదున్నర ఏళ్లుగా నుంచి సబ్సిడీ పనిముట్లు అందించేందుకు నిధులు మంజూరు కావడం లేదు. గతం లో ప్రతి ఏటా 100 నుంచి 150 వరకు సబ్సిడీ పనిముట్లను తీసుకొని సద్వినియోగం చేసుకునేవారు. ఐదేళ్ల క్రితం మండలంలో 10 నుంచి15వ రోటవేటర్లను పంపిణీ చేశారు కాని రైతులకు సరిపోయేంతగా లేకుండా పోయాయి. అప్పటి నుంచి నేటికి కూడా రైతులకు ట్రాక్టర్ లను ఉపయోగించే ఆధునిక పనిముట్లను పంపిణీ చేయడం లేదు.

**రైతుల అవస్థలు:**

కూలీల కొరతతో యంత్రాలతో సాగు పనులు చేయాల్సి రావడంతో సాగు ఖర్చు పెరిగింది. పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు .రైతులకు ఎంతో ఉపయోగకరమైన సబ్సిడీ పనిముట్లను అందించకపోవడంతో రైతులకు సాగు భారం తడిసి మోపెడవుతుంది.ప్రతిరోజూ వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ కార్యాలయం వద్దకు రావడం, సబ్సిడీ పనిముట్ల కోసం వాకబు చేస్తుండడం కనిపిస్తోంది.

**-ట్రాక్టర్లు ఇచ్చారు..పనిముట్లు మరిచారు**

ప్రభుత్వం 2018 నుంచి సబ్సిడీ పరికరాల పంపిణీని నిలివేసింది. మండలంలో ఆయా గ్రామాలకు చెందిన ఎనిమిది మంది రైతులకు 50 శాతం.

-ట్రాక్టర్లతో పాటు అవసరమున్న రైతులందరికీ వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై ఇస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. -పరికరాలు అందించాలిఃకేశబోయిన జానయ్యగౌడ్ రైతు, ఊట్కూరు, గత ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన పనిముట్లను అందించడం లేదు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం దీంతో ప్రైవేటుగా అధిక ధరలు పెట్టి, పనిముట్లను కొనుగోలు చేస్తున్నాం. గొర్రు, నాగళ్లు, రోటోవేటర్, మొక్కజొన్న నూర్పిడి లాంటి పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలి.

**-బడ్జెట్లో నిధులు ఇవ్వలేదు :మండల వ్యవసాయ అధికారి,మునికృష్ణ,నిడమనూరు**

ట్రాక్టర్లకు ఉపయోగించే పరికరాలపై ప్రభుత్వ సబ్సిడీ ఇవ్వకపోవడంతో వ్యవసాయ పనిముట్లు అందించడంలేదు. మండలంలోని పలు గ్రామాల్లో 300 వరకు యంత్రాలు అవసరమన్నది. మాట వాస్తవమే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

# విద్యా వ్యవస్థను ప్రభుత్వం మెరుగుపరచాలి

## బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి అభిరామ్



మిర్యాలగూడ, జూన్ 19, (ప్రజాజ్యోతి): తెలంగాణాలో విద్య వ్యవస్థ మెరుగు పరచడంతో పాటు విద్యాశాఖ ‘మంత్రి పదవిని ఎవరికైనా కేటాయించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. బుధవారం పట్టణంలోని హౌజింగ్ బోర్డులో గల బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపులేని పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని, అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు డిప్యూటీ డీఈవో, డీఈవో పోస్టులు, విద్యాశాఖ సంబంధించిన ఇతర పోస్టులన్నీ పూర్తి స్థాయిలో భర్తీ చేసి మెరుగైన విద్యను అందించాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేడీ నవీన్. జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ దామరచర్ల అధ్యక్షులు రంగ తదితరులున్నారు.

# స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో తెలంగాణాలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ-యువకులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు డైరెక్టర్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ద్వార నిర్వహించబడే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత మరియు ఆసక్తిగల గ్రామీణ ప్రాంత అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించారు. ఎకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ),కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ - 2 వీలర్ సర్వీసింగ్, సెల్ఫోన్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్), సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్ మరియు సర్వీస్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని విద్యార్థులు అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ 2, పాస్పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకుని సంస్థలో 27.06.2024 లోపు అందజేయాలని కోరారు.





# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వివరాలు బహిర్గతం చేయాలంటూ ఆర్డీవోకు ఫిర్యాదు

మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం తరగతుల వారిగా వసూలు చేసే ఫీజుల వివరాలను,గవర్నింగ్ బాడీ వివరాలు బహిర్గతం చేయాలంటూ బుధవారం సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర రాజు, చిలుముల కొండలు, ఉప్పతల్ల మహేష్ లు ఆర్డీవో జి. శ్రీనివాస్ రావు కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ప్రతి ఏటా ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుతూ పోతున్నాయని ఆరోపించారు. ఫీజులను నిర్ణయించే గవర్నింగ్ బాడీ వివరాలు వెల్లడించడంలో కూడా గోప్యత పాటించడంపై అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఫీజుల వివరాలు, గవర్నింగ్బాడీ వివరాలు మండల విద్యాశాఖ అధికారి వద్ద ఉన్నప్పటికీ ఎన్నిసార్లు వివరాలు ఇవ్వాలని కోరినప్పటికీ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి సమాచారాన్ని ఇప్పించవలసినదిగా వినతి పత్రాన్ని ఇవ్వడం తో వెంటనే స్పందించిన ఆర్డీవో ఎంఈఓ కు ఇట్టి సమాచారం ఇవ్వవలసిందిగా వినతిపత్రంలో లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టాన్ని కూడా ప్రైవేట్ పాఠశాలల్లో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్య శాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడించిన ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘం

## అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న మాంటెస్సోరీ, కృష్ణవేణి స్కూళ్లు

## ఎన్ఎస్యుఐ నాయకుల ఫిర్యాదు మేరకు పుస్తకాలను విక్రయిస్తున్న గదులను సీజ్ చేసిన అధికారులు





భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మాంటెస్సోరి కృష్ణవేణి ఇతర హైస్కూల్లో అక్రమంగా పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నందున తల్లిదండ్రులు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ మేరకు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాంటెస్సోరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు ఇతర పాట శాలల ఆవరణలో, తనిఖీ చేయగా పుస్తకాలు అమ్ముచున్న గదిని సందర్శించి కలెక్టర్,డీఈవో గార్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించి మండల విద్యాధికారులను స్కూళ్ల వద్దకు పంపించి పుస్త కాలు విక్రయిస్తున్న గదులను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్,స్కూళ్లలో అక్రమంగా పుస్తకాలలు టై బ్యాచ్ బెల్ట్ డ్రెస్సులు,విక్రయిస్తున్నారని అదే విధంగా ఎల్ కేజీ నుండి పై తరగతులు వరకు వేలల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్య శాఖః అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని,ఆగ్రహం వ్యక్తం చేసారు.అలాగే ప్రయివేట్ పాఠశాల యాజ మాన్యాలతో కుమ్మక్కయ్ అందిన కాడికి దోచుకొని అడ్డగోలుగా పర్మిషన్లు ఇస్తూ కాలం వెల్లదీస్తున్నారని కనీసం ఒక్కసారి కూడ పాఠశాల లపై అధికారులు కన్నెత్తి కూడ చూస్తలేరని అధికారులు తనిఖీ లు చేపట్టడం లేదని దూశించారు.వెంటనే విద్య శాఖః అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అలాంటి స్కూళ్లపై తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను కోరారు.అలాగే విద్యార్థులకు, వారి తల్లిదం డ్రులకు ఎన్ ఎస్ యు ఐ అండగా ఉంటుందని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లేపల్లి వినయ్,జిల్లా కార్యదర్శి పండాల శరత్, మహ్మద్ మసూద్ పట్టణ ఉపాధ్యక్షుడు వరుణ్,కార్తీక్,అఫ్రోజ్,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంత్ కే. జడంగి



చౌటుప్పల్ జూన్ 19 ( ప్రజా జ్యోతి ) ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జడంగి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం చౌటుప్పల్ ఆర్ డి ఓ కార్యాలయం ను కలెక్టర్ హనుమంత్ కే. జడంగి సందర్శించారు. అనంతరం ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి మోడ్యూల్ సంబంధించి ఫౌతి కేసులు, కోర్టు కేసు ఇంటిమేషన్లు, మ్యుటేషన్లు తదితర ధరణి దరఖాస్తులన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.శేఖర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): జిల్లా నూతన కలెక్టర్ గా నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఇబ్రహీం, సమద్, మారగోని నవీన్ గౌడ్, బాబా, శ్రీనివాస్, జూలకంటి సైదిరెడ్డి, మందడి శ్రీనివాస్ రెడ్డి, పున్న పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కసిరెడ్డి సుధాకర్ రెడ్డి

నార్కట్ పల్లి జూన్ 19( ప్రజా జ్యోతి) అనునిత్యం ప్రజల శ్రేయస్సు కై పోరాడైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్ము యాదయ్య మహారాజు ఇకలేరని అక్కినపల్లి బి ఆర్ ఎస్ నాయకులు కసిరెడ్డి సుధాకర్ రెడ్డి కొమ్ము యాదయ్య దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు శిర బోయిన రాజు యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు ఎస్కే జాంగిర్, బాలెంల వంశీ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆర్గనైజర్ మద్రి దేవేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

నడిగూడెం ,జూన్ 19, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షులు జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నలమాల పద్మావతి రెడ్డి పాల్గొని మండల అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని గ్రామాల్లో ఉత్పన్నం అవుతున్నటువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, త్వరలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా నడిగూడెం నుండి రత్నవరం వరకు మరియు నడిగూడెం నుంచి కాగిత రామచంద్రపురం వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతుందన్నారు, గ్రామాల కు కావలసిన మౌలిక సౌకర్యాలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తెస్తే పరిష్కరించే విధంగా నేను బాధ్యత తీసుకుంటా అన్నారు, వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేసి వారికి తగు చూచనలను చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్రావు ఆర్డీవో, జడ్పీసీ బాణాల కవిత నాగరాజు, తాసిల్దార్ హేమమాలిని ,ఎంపీడీవో ఎండీ హిమం, వైఎస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు , ఎంపీటీసీలు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

కోదాడ టౌన్ జూన్ 19 ( ప్రజాజ్యోతి): కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఆర్ఎంపీల స్టేట్ ప్రెసిడెంట్ తోట ప్రసాద్ బాబు ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మండల కృష్ణకుమారి శేషు, ఎర్నేని వెంకటరత్నం బాబు, కొల్లు క్షత్రియ, సాదినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతుల్లో అసంబద్ధ విధానాన్ని తొలగించి ఒకరికి ఒక పదోన్నతి మాత్రమే ఇవ్వాలి

**చెన్నాయిపాలెం స్కూల్లో లో నల్లభ్యాడ్జిలతో నిరసన**



మిర్యాలగూడ, జూన్ 19, (ప్రజాజ్యోతి): విద్యాశాఖలో చేపడుతున్న పదోన్నతుల్లో అసంబద్ధ విదానాన్ని తొలగించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలం చెన్నాయిపాలెం హైస్కూల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయం లో పదోన్నతుల్లో అవలంబిస్తున్న విధానానికి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పదోన్నతుల్లో ఒకటి కంటే ఎక్కువ పదోన్నతులు వచ్చే ఉపాధ్యాయులను వారి ఐచ్ఛికాలను తీసుకోని మిగిలిన ఖాళీలను వారి తర్వాత వున్న సీనియర్లతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు.పక్షం రోజుల సమయం ఇచ్చి తర్వాత పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విధానం గతంలో ఎపుడూ లేదని చెప్పారు.ఒకవైపు ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో నష్టం వాటిల్లడంతో పాటు పాఠశాలల్లో పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయి విద్యార్ధులకు విద్య సంవత్సరం నష్టం కలుగుతుందన్నారు. తక్షణం పదోన్నతుల సమయంలో ఒకటి కంటే ఎక్కువ పదోన్నతులు పొందే వారి జాబితా తయారు చేసి ఎట్టి పరిస్థితుల్లో పోస్టులు ఖాళీగా లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా శాఖ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చెన్నైపాలెం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,సత్యనారాయణ, మక్లా నాయక్, నరసింహాస్వామి, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, సుజాత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి**



భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి): గత కొద్ది సంవత్సరాలనుండి నుండి డిగ్రీ,పీజీ కళాశాలలకు రావలసిన ఫీజు రియాంబ ర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలనీ హైదరాబాద్ లోని ఇందిర పార్క్ వద్ద మేనేజ్మెంట్ లతో కలిసి, ఒక్కరోజు శాంతియుత నిరసన దీక్ష నిర్వహించిన డిగ్రీ పీజీ,కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు డా,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ దాదాపు 3000కోట్లు ప్రయివేట్ కళాశాలలకు ఫీజు రియాం బర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని,ఆవేదన వ్యక్తం చేసారు.కళాశాలల మేనేజ్మెంట్ బకాయిలు రాక, కళాశాల బిల్డింగ్లు కిరాయి ఎల్లలేక అదే విధంగా అధ్యాపకుల జీతాలు ఇవ్వలేక తర్జన భర్జన పడుతున్నారని వారి జీవితాలు ఆగమ్యగోచరంగా తయార య్యానని అన్నారు. బకాయిలు విడుదల చేయాలనీ అధి కారుల చుట్టూ మంత్రుల చుట్టూ, తిరిగిన ఎవ్వరు కూడా స్పందించలేదని,రైతుల గురించి ఆలోచించే ప్రభుత్వం విద్యార్థుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదో అర్థం కావడం లేదని అన్నారు.కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయివేట్ కళాశాల ల పరిస్థితి లు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ అన్నారు. లేని యెడల ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర కార్యదర్శి,యాద రామకృష్ణ, వర్కింగ్,అధ్యక్షులు శ్రీధర్ రావు,పరమేశ్వర్ కోశాధికారి, శంకర్ తదితర కళాశాల యాజమాన్యాలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ జూన్ 19 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి. రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు కౌన్సిలర్ల తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గంధం. యాదగిరి, షాబుద్దీన్,చందు నాగేశ్వరరావు,తేప్పని. శ్రీను,నెమ్మది. దేవమని,బాగ్దాద్, భాజాన్,ఫయాజ్, ముస్తఫా,దాదావాలి, బాబా,షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్లు బొజ్జ శంకర్, సమద్ ,కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్ మారగోని నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, మందడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, గోలి రవి, పాదం అనిల్, జహంగీర్ బాబా, చింతా గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



కోదాడ టౌన్ జూన్ 19 ( ప్రజా జ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సబ్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. వినియోగదారుల నుండి మొత్తం 41 సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా అందులో ఎక్కువగా వ్యవసాయ కనెక్షన్ల సమస్యలు, విద్యుత్ ప్రమాదాలతో మృతి చెందిన బాధితుల పరిహారం చెల్లింపు సమస్యలు,పెండింగ్ లో ఉన్న బిల్లుల సమస్యలు, మీటర్ చేంజింగ్ వంటి సమస్యలు వచ్చినట్లు తెలిపారు. రానున్న 45 రోజుల్లో వీలైనంత వరకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. వినియోగదారులు కార్యాలయాలు చుట్టూ తిరగనవసరం లేకుండానే సమస్యల ఫిర్యాదుల కోసం సిజిఆర్ఎఫ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే కన్స్యూమర్ గ్రీవెన్స్ సెల్ ఈ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలోహౌమెంబర్లు వెంకట్, శోభారాణి హుజూర్నగర్ డిఇ వెంకట కృష్ణయ్య, ఏ డి ఈ వెంకన్న,ఏఈలు మల్లెల. శ్రీనివాస్, వినోద్, కీర్తి రెడ్డి లైన్ మెన్ లు,లైన్ ఇన్ స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్



భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా,గాంధీభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రక్తదాన,శిబిరంలో ముఖ్య అతిథులుగా ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని రక్తదానం ఇవ్వడం జరిగింది. మంత్రి తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ కూడా పాల్గొని రక్తాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఒకరి జీవితాన్ని,నిలబెట్టిన వాళ్ళము అవుతామణి అన్నారు.అన్ని దానాల కన్న రక్తదానం మిన్న అని అన్నారు.అదే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తమ రక్తాన్ని ఇచ్చి పేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ,పేద ప్రజలు వివిధ వ్యాధులకు గురి అయ్యి రక్త హీనత తక్కువ గా ఉండి ఆసుపత్రి పాలు అవు తున్నారని పేద రోగులు డబ్బులు లేక రక్తాన్ని కొని ఎక్కించు కోలేకపోతున్నారని అటువంటి,సమయంలో యువజన కాంగ్రెస్ నాయకు లు ముందుండి రక్తదానం చేసి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బల నర్సిరెడ్డి చిలుకల సతీష్ బండారి విజయ్,శేఖర్ నాయిని గణేష్ ఎండీ,జోహాన్ రామ్ రెడ్డి పరమేష్ కుమార్ మహేష్ మురళి,సురేష్ వెంకటేష్ సుధాకర్,కొండల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉత్తం పద్మ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



నడిగూడెం ,జూన్ 19 ,ప్రజా జ్యోతి: మొన్న జన్మదిన వేడుకలు జరుపుకొని నేడు సర్వసభ్య సమావేశం విచ్చేసిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి ,మరియు నేడు జన్మదిన జరుపుకుంటున్న ఎంపీ రాహుల్ గాంధీ గారి, అలాగే రేపు జన్మదినం జరుపుకోబోతున్న నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఆనందోత్సవాలతో నడిగూడెం మండల కేంద్రంలో ఉత్తం పద్మావతి రెడ్డి గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బర్త్డే వేడుకలు జరుపుకున్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ,జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్, కాసాని వెంకటేశ్వర్లు, మొక్క బిక్షపతి శెట్టి సతీష్, ఏపూరి సుధీర్, చలపతి, గోసుల రాజేష్ ,రమేష్ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ గడ్డం మల్లేష్ , దేవబత్తిని రమేష్, పగడాల ప్రభాకర్ రెడ్డి దున్న శీను తదితరులు పాల్గొన్నారు



## దళారులను ఆశ్రయించవద్దు - మున్సిపాలిటీలో పారదర్శక పాలనకు సిద్ధం

**నిత్యం ప్రజా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ -ప్రతి సోమవారం ప్రజావాణి**

**అక్రమ నిర్మాణాలపై సమాచారం అందిస్తే కఠిన చర్యలు - కమిషనర్ ఎండీ యూసుఫ్**



మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజా జ్యోతి): దళారీ వ్యవస్థను రూపు మాపేందుకు ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించాలని, సమస్య ఏదైనా నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారంటూ మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతానికి భిన్నంగా మున్సిపల్ కార్యాలయంలో మార్పులు జరిగాయని ఎలాంటి అనుమతులు కావాలన్నా, ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత రుసుము చెల్లించి నేరుగా అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా పెన్షన్,జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, నూతన భవనాల నిర్మాణం,నల్లా కనెక్షన్లు, మోటేషన్ తదితర అనుమతుల కోసం కొందరు గతంలో దళారులను ఆశ్రయించి వేల రూపాయల డబ్బును కోల్పోయే వారిని, కానీ ప్రస్తుతం మున్సిపాలిటీ కార్యాలయంలో పారదర్శక పాలన అందించేందుకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఉదయం 8:30 గంటలకే కార్యాలయంలోపలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.అక్రమ కట్టడాలు,నిర్మాణాలపై ప్రజలు తగిన సమాచారం ఇవ్వాలని కోరారు. వాటిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా అదనపు నిర్మాణాలు చేపట్టిన, సెట్ బ్యాక్ లేకుండా రోడ్లను ఆక్రమించి నిర్మించిన కట్టడాలపై జీవితకాలం రెట్టింపు పన్ను వసూలు చేస్తామని హెచ్చరించారు. రాబోయే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు

ఏ వార్డులో సమస్యలు ఉన్న నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకన్న,టౌన్ ప్లానింగ్ అధికారి సోమేశ్ నాయుడు,ఆర్ ఓ కళ్యాణి, మెప్మా అధికారి బక్కయ్యఎస్సై వెంకటరమణ, మోటేషన్ అధికారి కళ్యాణి, అకౌంటెంట్ ధనుంజయ్, జి దయాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): గాంధీ భవన్ లో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి చేతులమీదగా రక్తదానం సర్టిఫికెట్ తీసుకున్న నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అరూరి శ్రీశైలం ప్రజాపతి బ్లడ్ డొనేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ,గోపాగొని సురేష్ గౌడ్ తదితరులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

**యలమల గోపీచంద్**

**ఏబీవీపీ రాష్ట్ర నాయకులు**



కొండ మల్లేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు యలమల గోపీచంద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికి విద్యాశాఖ కు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేతగానితనం అని అన్నారు.మద్యం శాఖ మీద ఉన్నంత దృష్టి విద్యాశాఖ పై ఉండకుండా వ్యవహరిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాల్సిన శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాల్సి ఉంది అన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

## కోదాడలో నిషేధ తంబాకు ప్యాకెట్లు పట్టివేత

**2లక్షల 12 వేల విలువగల నిషేధిత తంబాకు పట్టివేత**

**420 తంబాకు బాక్సులు స్వాధీనం**



కోదాడ టౌన్ జూన్ 19 (ప్రజా జ్యోతి): నిషేధిత తంబాకు ప్యాకెట్లు పట్టుకున్న సంఘటనకోదాడ మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు అయిన రామాపురం క్రాస్ రోడ్ వద్ద డీసీఎం కంటైనర్ వాహనాన్ని బుధవారం పట్టుకున్నారు. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వాహనాల చెకింగ్ లో భాగంగా తనిఖీ చేస్తున్న క్రమంలో డీసీఎం కంటైనర్ వాహనంలో ప్రభుత్వం నిషేధించిన తంబాకును తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. వైజాగ్ నుండి నల్గొండ కు తంబాకు ను రవాణా చేస్తున్నట్లు తెలిపారు.నిషేధిత తంబాకు 420 బాక్సులలో తీసుకెళ్తున్నట్లు వాటి విలువ సుమారు రెండు లక్షల 12 వేల రూపాయల విలువగల నిషేధిత తంబాకు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.దీనిని పరిశీలన నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పచెప్పుతున్నట్లు అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.



## పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈవో బాలు నాయక్

నిడమానూరు, జూన్ 19(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని పలు పాఠశాలలను బుధవారం నిడమనూరు మండల విద్యాధికారి బాలు నాయక్ సందర్శించారు. అదేవిధంగా నిడమానూరు ప్రాధమిక పాఠశాల ప్రహరీ గోడకు దాతల సహకారంతో వాల్ పెయింటింగ్ వేయించిన ప్రధానోపాధ్యాయులు శ్రీను ఎంఈవో బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మండలంలోని



వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలను అకస్మిక తనిఖీ చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో టెస్ట్ బుక్స్ లు ,నోట్ బుక్స్ లు ,టై, బెల్టులు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎంఈవో బాలు నాయక్ హెచ్చరించారు .

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి



నడిగూడెం, జూన్ 19, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ ఆఫీసులో కోదాడ శాసనసభ్యులు నలమాల ఉత్తం పద్మావతి గారి చేతుల మీదుగా అందించారు కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, వైసిపి బడేటి వెంకటేశ్వర్లు గుండు శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్,పళ్ళ నర్సిరెడ్డి గార్లపాటి మాలతి శ్రీనివాస్ రెడ్డి, శెట్టి జ్యోతి సతీష్ తదితరఎంపీటీసీలు, తాసిల్దార్ హేమమాలిని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# నన్ను ఎందుకు సస్పెన్స్ చేశారు..?

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికీ లేఖ.సస్పెన్షన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వల్లందాస్ ఆదినారాయణ**

**దోరల,అహంకారంతో బీసిలను అనగతోక్కుతున్న ఎమ్మెల్యే కుంభం అంటూ ఆరోపణలు**

**ఎమ్మెల్యే తీరుపై అధిష్టానానికి పిర్యాదు చేస్తా :ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ**





భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి) : ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ నేతగా,తాను మరో బీసీ నేత చేత ప్రజల్లో సేవా కార్యక్రమాలు చేయిస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి, మా గ్రామానికి చెందిన చందుపట్ల,పీఏసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహా రెడ్డితో జిల్లా,అధ్యక్షుడికి పిర్యాదు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఎలాగైనా తనను సస్పెండ్ చేయాలనే సంకల్పంతో చందుపట్ల పీఏసిఎస్,చైర్మన్ మందడి లక్ష్మి నరసింహా రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికీ పిర్యాదు చేయించి బీసిలను అనగతోక్కాలను చూస్తు న్నారని మండిపడ్డారు. భువనగిరి నియోజకవర్గంలో బీసి,నాయకులు ఎదగటం ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి ఇష్టం లేదని ఆయన ఆరోపించారు.గత ఏడు,సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తనను సస్పెన్స్ చేయడం సమాజమేనా ? గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకింది తప్పా,ఇతర పార్టీలకు చెందిన నాయకులతో ప్రతి రోజూ కుంభం అనీల్ కుమార్ రెడ్డికి ఫోన్ మాట్లా డించి కాంగ్రెస్ పార్టీకి కృషి చేసింది ఎవరు.ఇలాంటి ప్రశ్నలకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశానని ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీలో చేరితే భువనగిరి మండలానికి చెందిన బీసీ నేత పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సహాయంతో కార్య కర్తలకు అండగా నిలిచి పార్టీ అభి వృద్ధికి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేశానని, అంతేకాకుండా గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సైతం పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్న గెలిపుకోసం అనేక ప్రచారాలు కార్యక్రమాలు నిర్వహిం చామని,పార్టీ గెలుపు కోసం రాత్రి,పగలు కృషి చేశానని ఆరోగ్యం దెబ్బతిన ఆలోచిం చకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయించే అర్హత స్థానిక,ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి కానీ చందుపట్ల పీఏసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహా రెడ్డికి లేదని, వెంటనే తనపై జారీ చేసిన సస్పెండ్ నీ వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తనకు న్యాయం జరిగే వరకూ తిరుగుబాటు చేస్తానని, ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కావాలని తనపై సస్పెన్షన్ జారీ చేయించారని ఆరోపించారు.ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి తీరుపై అధిష్టానాన్ని పిర్యాదు చేస్తానన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికీ పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రపంచ సికిల్ సెల్ డేను పురస్కరించుకొని సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం

నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): బుధవారం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో ప్రపంచ సికిల్ సెల్ రోజును పురస్కరించుకొని సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. సికిల్ సెల్ అనేమియా వ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆరోగ్య విభాగం జాతీయ సికిల్ సెల్ అనిమీయా ఎలిమిషన్ మిషన్ ను ప్రారంభించింది. ఈ మిషన్ ద్వారా 2047 వరకు సికిల్ సెల్ అనీమియా వ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో భాగంగానే జూన్ 19 ప్రపంచ సికిల్ సెల్ రోజును పురస్కరించుకొని నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, జిల్లా శిశు సంక్షేమ శాఖ ల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సికిల్ సెల్ అనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం దీనిపై అవగాహన కోసం బుధవారం నుండి జూలై 3 వరకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధి ఎలా సోకుతుంది, వ్యాధి లక్షణాలు, సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు కారక వ్యాధి దీని వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేసే జన్యువులు లోప భూయిష్టంగా ఉంటాయని, సాధారణ రక్త కణాల కంటే సికిల్ కణాలు మందంగా ఉంటాయని,తద్వారా శరీరంలోని వివిధ అవయవాలకు రక్త సరఫరాను సక్రమంగా జరగనివ్వక పోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని, ఈ వ్యాధిని ఎలా నివారించాలనే విషయాలపైముక్యంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ అనిమీయా అనేది గిరిజనుల్లో ఎక్కువగా ఉందని, ఈ వ్యాధి విస్తరించకుండా నిర్మూలించాలనే ఉద్దేశంతో జులై 1, 2023 లో జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలివేషన్ మిషన్ ను ప్రధానమంత్రి మోడీ ప్రారంభించారని, గిరిజనలకు ఈ వ్యాధి పై అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అనీమియా (రక్తహీనత) అనేది వివిధ రూపాల్లో ఉంటుందని ఐరన్ లోపం వల్ల వచ్చే అనీమియా, బి– 12 లోపం వల్ల వచ్చే అనీమియా, ఏ ప్లాస్టిక్ అనీమియా, తల సేమియా గా ఉంటుందని, కానీ సికిల్ సెల్ అనిమియా అనేది సైలెంట్ కిల్లర్ గా ఉంటుందని దీనిని గుర్తించి చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఆర్ సి ఓ సుధాకర్, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.






## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజా జ్యోతి ):రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల కు చెందిన సుతారి మేస్త్రి మద్దూరి కృష్ణ (52) కుటుంబ కలహాల నేపథ్యంలో ఉదయం పూర్ణ ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాలకమ్మ తెలిపారు. మృతునికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు.

## రెడ్డి భవన్ కోసం స్థల దానం



చిట్యాల జూన్ 19(ప్రజాజ్యోతి):చిట్యాల మున్సిపాలిటీ రెడ్డి సంక్షేమ సంఘం భవన్ నిర్మాణానికి గాను 202 గజాల ప్లాటును రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి- శ్వేతా దంపతులు అందజేసేందుకు ముందుకు వచ్చారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఎంఎన్ రెడ్డి కాలనీలో గల 202 చదరపు గజాల స్థలాన్ని రెడ్డి భవన్ నిర్మాణానికి గాను బుధవారం నల్గొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సంఘ%శీ% చిట్యాల పేరున వారు రిజిస్ట్రేషన్ చేయించి రిజిస్ట్రేషన్ పత్రాలను రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు బొబ్బలి పాండు రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, పాటి మాధవరెడ్డి, వరకాంతం శ్రీనివాస్ రెడ్డి, వరకాంతం నరేందర్ రెడ్డి, జిగిని బిక్షం రెడ్డి, కాకులారపు బొరారెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, కందాటి కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, ఉట్కూరి కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే

సంస్థాన్ నారాయణపురం, జూన్ 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలోని రెండు పాఠశాలలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసింది. పాఠశాలను పునః ప్రారంభం జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ పాఠశాలలను సందర్శించి వసతులను పరిశీలించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి వివరాలు సేకరించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, గుడిమల్కాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**వార్డులో రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నందుకు ఇద్దరు వార్డు బాయ్స్ సస్పెన్షన్**

**ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ విధులకు గైర్హాజరైతే గట్టి చర్యలు తీసుకుంటామని డ్యూటీ డాక్టర్లకు హెచ్చరిక**

**నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా విధులలో చేరిన మూడో రోజే కొరడా ఝుళిపించిన జిల్లా కలెక్టర్**





నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ, ఐసీయూ, పాలియేటివ్ కేర్, మేల్, ఫిమేల్ వార్డులు, సర్గికల్,పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎం సి హెచ్ వార్డులన్నింటిని కలియతిరిగారు. ఆయా వార్డులలో రోగుల బంధువులతో ముఖాముఖి మాట్లాడి వారి పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని......? 5 రూపాయల భోజనం ఇస్తున్నారా.....?లేదా......? తాగునీరు ఎలా ఉంది...... ? టాయిలెట్లు బాగున్నాయా........? ఎక్కడ పడుకుంటున్నారని....... ? అన్ని వివరాలను కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. మేల్ సర్జికల్ వార్డులో ప్రతి పనికి డబ్బులు అడుగుతున్నారని రోగుల సహాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ తీవ్రంగా స్పందిస్తూ కేవలం పేదలు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వస్తారని, ఆపదతో ఆసుపత్రికి వస్తే డబ్బులు అడుగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ డబ్బులు అడిగిన ఇద్దరు వార్డ్ బాయ్ లను సస్పెండ్ చేశారు. డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఆయా వార్డులు, షిఫ్ట్ లవారీగా పనిచేసే వారి వివరాలను ఆస్పత్రి సూపరింటిండెంట్ ను అడగడమే కాకుండా హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు డ్యూటీ సమయంలో ఆస్పత్రిలోనే అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, అందుబాటులో లేనట్లయితే వారిపై గట్టి చర్యలు తీసుకోవడమే కాకుండా, ఒకవేళ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నట్లయితే తొలగించడానికి సైతం వెనుకాడ బోమని హెచ్చరించారు. అన్ని వార్డులలో డాక్టర్లతో పాటు, సిబ్బంది, నర్సులు వారికి కేటాయించిన షిఫ్ట్ సమయాలలో తప్పనిసరిగా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పని చేస్తేనే ఆసుపత్రిలో ఉండాలి, లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లిపోయిన తమకు ఎలాంటి ఇబ్బంది లేదని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో మొత్తం ఎంతమంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని...... ? ఆయా అవార్డులలో ఎన్నిసార్లు శుభ్రం చేస్తున్నారని అడిగారు. పారిశుధ్య సిబ్బంది కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ అన్ని వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, లేనట్లయితే కాంట్రాక్టును రద్దు చేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది లేదా ఇతర సిబ్బంది రోగుల నుండి డబ్బులు అడుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే జీతం నిలిపివేస్తామని, రోగులను, సహాయకులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాతా శిశు ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసి ఇప్పటివరకు నిర్వహించిన ప్రసవాలు, సాధారణ ప్రసవాలు, ఆపరేషన్ ద్వారా జరిగిన ప్రసవాల సంఖ్య ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, ఆర్ ఎం ఓ ప్రశాంత్, డ్యూటీ డాక్టర్లు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచిగా నిలిచింది

**దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే**

**దోపిడి,పీడన, ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయ**

**కాంగ్రెస్ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ వెంటనే అమలు చేయాలి.**

**రుణమాఫీ చెయ్యకుంటే ప్రజా ఆగ్రహానికి కాంగ్రెస్ గురికాక తప్పదు**

**సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి తరగతులలో సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**





పెన్ పహాడ్ జూన్ 19(ప్రజా జ్యోతి): ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది కమ్యూనిజం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్ హాల్ లో రెండు రోజులపాటు జరగనున్న సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిమాట్లాడారు.ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం ఆమె అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవలజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వంఅనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిఐదు నెలలు నడుస్తున్నఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలలోకేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలనిడిమాండ్ చేశారు. రుణమాఫీ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వ్యవసాయ కార్మికులకుసంవత్సరానికి 120000 రూపాయల హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కావాలని పోరాడుతున్న వారిపై అక్రమ కేసులుపెడుతున్నారనిఆరోపించారు. పేదలకు ఇండ్లు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటివి ఈ ఆరు నెలల కాలంలో రేవంత్ ప్రభుత్వం అమలు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి “భారత సమాజ పరిణామ క్రమం” అని క్లాసును బోధించారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన

ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఎం మండల కార్యదర్శిరణపంగా కృష్ణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, మండల కమిటీ సభ్యులుమడ్డి అంజిబాబు,కొండమీది రాములు,నెమ్మాది లక్ష్మి,ఇరుగు రమేష్,గోపాల్ దాసు నాగయ్య, ధనియాకుల శ్రీను, గోగుల సోములు, కొండేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో
# పకడ్బందీగా ప్రజావాణి కార్యక్రమం

### గ్రామస్థాయిలోనే వీలైనన్ని సమస్యలు పరిష్కారం కావాలి
### అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి




నల్లగొండ జూన్ 19(ప్రజాజ్యోతి): జిల్లాస్థాయిలో నిర్వహించినట్లుగానే ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరుగుతుంది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ, తహసిల్దార్, ఎంఈఓ, ఏపీఎం, వ్యవసాయ అధికారి, ఐకెపి అధికారి ,ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలి అని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి నిర్వహించాలి. ఫిర్యాదుదారులు సమర్పించే ప్రతి ఫిర్యాదును పూర్తిగా చదవాలి. ఫిర్యాదుదారుకు ఫిర్యాదు పరిష్కారంపై స్పష్టంగా వివరణ ఇవ్వాలి పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలి. లేనట్లయితే పై స్థాయికి పంపించేది, ఒకవేళ పరిష్కారం కానిదైతే పరిష్కారం కాదని స్పష్టంగా తెలియజేయాలి ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వాలి. మండల స్థాయిలో పరిష్కారం కానీ ఫిర్యాదులు 15 రోజుల తర్వాత మాత్రమే జిల్లా స్థాయి ప్రజావాణికి రావాలి. మండల స్థాయిలో ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా సరైన వేదికను తక్షణమే గుర్తించాలి. అక్కడ పబ్లిక్ అడ్రస్ సిస్టంతో సహా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి. ఒకసారి వచ్చిన దరఖాస్తు దారుడు మళ్లీ ప్రజావాణి కి రాకుండా చూసుకునే బాధ్యత మండల స్థాయి బృందంపై ఉంది. వచ్చిన ఫిర్యాదులన్నింటిని ప్రజావాణి వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి. ప్రతి దరఖాస్తుకు ఒక ఐడి నెంబర్ను జనరేట్ చేయాలి. డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరికీ ఈ విషయంపై శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రజావాణిలో అత్యవసర కేసులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి మండల స్థాయిలో 15 రోజులు దాటిన పరిష్కారం కానివి, ఎమర్జెన్సీ కేసులు, నేరుగా జిల్లా ప్రజావానికి వచ్చే ఫిర్యాదుల కు జిల్లా స్థాయిలో రెండో ప్రాధాన్యత కింద తీసుకోవడం జరుగుతుంది. ప్రజవాని నిర్వహణ విషయమై మండల స్థాయిలో వెంటనే మండల టీము మరియు వివిధ శాఖల అధికారులతో తక్షణ సమావేశం ఏర్పాటు చేయాలి. జిల్లాలోని 33 మండలాలు, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ రెవెన్యూ డివిజన్లలో వచ్చే సోమవారం ప్రజావాణి నిర్వహించాలి. ప్రజావాణి కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి ప్రత్యేకించి మండల స్థాయిలోనే ప్రజావాణి ఫిర్యాదులన్నీ పరిష్కారం అవుతాయని, జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పని లేదని ప్రజలకు తెలియజేప్పాలి మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రజావాణితోపాటు, పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి కళ్ళు, చెవులుగా పనిచేయాలి ప్రజాపాలనపై ప్రజల్లో నమ్మకం కలిగించేలా పనిచేయాలి జిల్లా స్థాయికి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులు సాధ్యమైనంత వరకు తగ్గిపోవాలి. ప్రజలకు ఎక్కడికక్కడే వారి సమస్యలకు పరిష్కారం దొరకాలి, కింది స్థాయిలో పరిష్కారం దొరకని ఫిర్యాదులు మాత్రమే జిల్లా కేంద్రానికి వచ్చేలా ఉండాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మాదిగలకు గౌరవం గుర్తింపు, కోసమే పోరాటం

### జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి : బోయ లింగం స్వామిలి



చౌటుప్పల్ జూన్ 19 (ప్రజాజ్యోతి) మాదిగలకు విలువ, గౌరవం, గుర్తింపు తేవడం కోసమే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లాఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. బుధవారం చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోయ లింగ స్వామి మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 30 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా జులై 7న వరంగల్ లో జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్ని వర్గాల ప్రజల సమస్యల కృషి చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినా రిజర్వేషన్లు ఎస్సిలలోని అన్ని ఉపాకులాలకు జనభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉధ్యామం తో పునాది వేశారన్నారు.

పెన్షన్ల పేంపు, గుండె జబ్బులు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాటం మే ఆరోగ్య శ్రీ కార్డు రూపాకల్పనకు దారి తీసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి

### చైర్మన్ అభ్యర్థి తడక రమేష్

భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): దీ– పోచంపల్లి కో–అపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి అని బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ బ్యాంక్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం రోజున అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ తన ప్యానల్ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఓటర్ ను మర్యాదపూర్వకంగా కలుస్తూ బ్యాంక్ ఎన్నికల్లో తనకు తన ప్యానల్ సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ సభ్యులు కొంగరి వెంకటేష్,ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్లస్వామి, విడం జయప్రకాష్, కర్నాటి భార్గవి రాపోలు వేణు, కడివేరు కవిత తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య వార్షిక సర్వ సభ్య సమావేశం

అనంతగిరి జూన్19( ప్రజా జ్యోతి): మండల సమాఖ్యసంఘ వార్షిక సర్వ సభ్య సమావేశని మండల కేంద్రం లో నిర్వహించినట్లు ఏపీఎం లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివోలను, సత్కరించి సన్మానించినట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో పలు అంశాలపై సమావేశాలు లోన్ రికవరీలు డేటా ఎంట్రీలు పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం గురుంచి బ్యాంకు లోన్స్ ఇప్పించుట,రికవరీ చేసుట,స్కూల్ యూనిఫామ్ స్టిచింగ్ గురుంచి పై.అంశాలపై చర్చ చేసి సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం, డి ఎం జి, సి సి ఎస్, ఎమ్మెస్, ఓబీ, ఎమ్మెస్ ఎ, వివో ఏలు లు పాల్గొన్నట్లు తెలిపారు.



## అభివృద్ధికి పట్టం కట్టాలి

### చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం




భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): ది– పోచంపల్లి కో–అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టాలి అని అర్బన్ బ్యాంక్ ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ పానల్ సభ్యులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ, ఏలే సుధాకర్, కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

హాలియా,జూన్19(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు హాలియా మున్సిపాలిటీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు గౌని సుధారాణి, దేపావత్ ప్రసాద్ నాయక్,తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ, పొదిలి కృష్ణ,చేరుపల్లి ముత్యాలు,మహమ్మద్ బాబుద్దీన్, యడవల్లి రాంబాబు,గడ్డం రమణయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వం పాఠశాలలో బలోపేతం చేస్తున్నది

### ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 19, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ ఉత్తమ ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వాచ్య తండా,



పల్లగట్టు తండాలలో గత పది సంవత్సరాల క్రితం మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూతబడి 65 పాఠశాలల ను పునః ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అందులో సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలోనే మొదటగా సంస్థాన్ నారాయణపురం మండలంలో మూతపడిన పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా పాఠశాలలు మూతపడినట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించడం పట్ల ఎంపీపీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి తమ గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ నిధులతో మూత్రశాలల నిర్మాణం, తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు యూనిఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి ఇంజనీర్ బన్సీలాల్, అధికారులు, ఉపాధ్యాయులు, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు వేసింది నేనే... డబుల్ రోడ్ చేసింది నేనే..



## ప్రభుత్వం పాఠశాలలో బలోపేతం చేస్తున్నది

**ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, జూన్ 19, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ ఉత్తమ ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వాచ్య తండా, పల్లగట్టు తండాలలో గత పది సంవత్సరాల క్రితం మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూతబడి 65 పాఠశాలలను పునః ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అందులో సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలోనే మొదటగా సంస్థాన్ నారాయణపురం మండలంలో మూతపడిన పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా పాఠశాలలు మూతపడినట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించడం పట్ల ఎంపీపీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి తమ గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ నిధులతో మూత్రశాలల నిర్మాణం, తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు యూనిఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి ఇంజనీర్ బన్సీలాల్, అధికారులు, ఉపాధ్యాయులు, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్బెండ జోల్ మాత్రలు సద్వినియోగపరచుకోవాలి



నాంపల్లి,జూన్, 19 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు నాంపల్లి మండల పీహెచ్సీ వైద్యాధికారి ఇస్రాత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో 2-19 సం: వయసు వారికి అల్బెన్డజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. అందుబాటులో లేనివారికి ఈ నెల 27న మరల నులిపురుగుల మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ మాత్రలను ఖాళీ కడుపున వేసుకోరాదు, బ్రేక్ఫాస్ట్ కానీ, లంచ్ కానీ చేసిన తరువాత వేసుకోవాలన్నారు. ఈ మాత్రలు వాడడం వలన రక్తహీనత తగ్గి పూసను మెరుగుపడుతుంది. మెరుగైన మానసిక అభివృద్ధి, శారీరక అభివృద్ధి తోడ్పడుతుందని, మెరుగైన అభ్యాసం మరియు చురుకుదనం,మెరుగైన పాఠశాల హాజరు పలు ప్రయోజనాలు పిల్లలకు చేకూర్తాయని అన్నారు. మీ బిడ్డకు ఆరోగ్యకరమైన మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించే అవకాశాన్ని కోల్పోకండి అని తల్లిదండ్రులకు సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని అన్నారు.

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**దొండపాడు లో పర్యటన**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**రైతులకు అండగా ఉంటాం**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం - ఎంపీ రఘువీర్**



చింతలపాలెం జూన్ 19 (ప్రజా జ్యోతి) : దొండపాడు నుండి నేషనల్ హైవే కు కనెక్టివిటీ రోడ్డు ను వేసింది తానేనని ఆ రోడ్డున్ని డబల్ రోడ్డు గా మారుస్తుంది నేనే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో ఎంపీ రఘువీర్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి దొండపాడు నుండి నేషనల్ హైవే 9 డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దొండపాడు కు మరో కొత్త ఎత్తిపోతల పథకం కోసం ప్రయత్నం చేస్తున్నామని, జాతీయ రహదారి నుండి దొండపాడు కు డబల్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్ల మంజూరు చేశామని, నాలుగు నెలల్లో పూర్తి నాణ్యతతో డబుల్ రోడ్డు ను అందుబాటులోకి తెస్తామని అన్నారు. అదేవిధంగా ఎత్తిపోతల పథకాలు నడిపించే బాధ్యత పూర్తిగా తనదని దానికోసం ఎలక్ట్రీషియన్, ఆపరేటర్, ఫిట్టర్ లను అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకుంటామని అన్నారు, అనంతరం నల్లగొండ పార్ల మెంట్ ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో వచ్చినప్పుడు కొన్ని హామీలు ఇవ్వటం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని మంత్రి ఉత్తమ్ సహకారంతో నెరవేరుస్తామని అన్నారు. రెండు నియోజకవర్గాల నుండి రెండు లక్షల మెజార్టీ ఇచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో పవన్ కుమార్ ఆర్ అండ్ బి శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్**



హాలియా,జూన్19(ప్రజా జ్యోతి) : ప్రైవేటు కోర్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు.బుధవారం హాలియా సుందరయ్య భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫీజుల దోపిడీ కి పాల్పడుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపైన, అనుమతి లేని పాఠశాలలు సీబీ ఎస్ ఈ సిలబస్ పేరుతో తల్లిదండ్రులు మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు, ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం ఫీజులను నియంత్రించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అట్టి విద్యాసంస్థలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు . విద్యాసంస్థలు ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి ప్రభుత్వాలు పాలకులు మారిన పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలు మారడం లేదన్నారు.విద్య హక్కు చట్టం అమలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు, ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ చందు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట జూన్ 19 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలంలోని నీర్నాముల గ్రామానికి చెందినపౌూ ఆర్ ఎస్పౌూర్టీ మండల నాయకులు ఆవుల నరేందర్పౌూతురు కుమారులకు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపౌూజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం ,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ గాదె పారిజాత, నాయకులు బందెల రాములు ,కంభంపాటి శ్రీనివాస్ ,బొక్క మాధవరెడ్డి, పున్న వెంకటేశం, సాల్వేరు అశోక్, జంగిలి నరసింహ, బొల్లం సతీష్, జెట్టి సైదులు, మిర్యాల మల్లేశం, ఆవుల శ్రీధర్, చిప్పలపల్లి రవి, చిన్న పాక రమేష్, నీల లింగయ్య, వంగాల యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అనంతగిరి జూన్19( ప్రజా జ్యోతి): కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయం నందు మండలంలో 11 మందికి చెక్కులు అందించినట్లు మండల తాహసిల్దార్ రవికుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకున్న కొంతమందికి జరిగినట్లు తెలిపారు. వివాహ అనంతరం ఆడపిల్లకు భరోసాగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించడం అభినందనీయమన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

నాంపల్లి,జూన్,19(ప్రజాజ్యోతి):మండలంలోని రేవల్లి గ్రామ శివారులోని పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పోలీసులు పట్టుకున్నారు. విశ్వాసనీయ సమాచార మేరకు ఎస్సై లచ్చిరెడ్డి సిబ్బందితో కలిసి రేవల్లి గ్రామ రహదారు వైపు ఉన్న ఏపీ -24 టీబి 4013 నెంబర్ గల ఆటోలో బియ్యం బస్తాలు ఉన్నట్లు డ్రైవర్తో పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఆటో డ్రైవర్ బియ్యం గురించి విచారించగా, డ్రైవర్ వివరాల ప్రకారం.. వేముల శివ తండ్రి వెంకటయ్య ( 22)అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలింది. మండలంలోని మెల్లవాయి వద్ద ఉన్న మల్లికార్జున రైస్ మిల్ యజమాని వీరమల్ల మల్లికార్జున్ రేవెల్లి గ్రామం నుంచి బియ్యం బస్తాలు తీసుకురావాలని కోరగా, రేవల్లి గ్రామానికి వెళ్లి సుమారు 2 క్వింటాల 50 కిలోలు (7)బస్తాలు ఆటోలో ఎక్కించుకొని తిరిగి వచ్చానని ఆటో డ్రైవర్ తెలిపాడు. ఆటో డ్రైవర్ తెలిపిన వివరాలను నమోదు చేసుకుని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని, పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఐపీసీ సెక్షన్ ఏడు లో సుమో మోటో కేసును జారీ చేసినట్లు తెలిపారు.

# మార్పు... తన మార్క్ పాలనపై
# పట్టుభిగిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దందాలను, దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు తీవ్ర ప్రయత్నం అన్ని శాఖలలో ప్రక్షాళన ప్రారంభం - పారదర్శక పాలన కు నాంధి లంచం లేని పాలన ప్రజలకు చేరువ చేసేందుకు కృషి**



మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజా జ్యోతి ): తొలుత విద్య... ఆపై వైద్యం... మొన్న పోలీస్... నిన్న రెవిన్యూ.....నేడు మున్సిపాలిటీ ఇలా మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు వరుసగా తమ కార్యాలయాల్లో ప్రజలకు పారదర్శక పాలన అందిస్తామని.. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని..... దందాలకు అడ్డుకట్ట వేస్తామని... అక్రమార్కులపై కఠిన చర్యలు చేపడతామని వరుసగా మీడియా సమావేశాలు పెట్టి మరి చెబుతున్నారు. గతంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితి కనిపించేది కాదని... ఇదంతా సామాజికవేత్తగా ప్రస్థానం ప్రారంభించి... ప్రజాదరణతో అత్యధికం మెజార్టీతో ప్రజాప్రతినిధిగా మారిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మార్క్ పాలన ప్రారంభమైనట్లుగా పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం

ఐదు మండలాలు, పెద్ద మున్సిపాలిటీ రెండు లక్షల పైగా ఓటర్లు, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా కీర్తించబడుతున్న రైస్ మిల్లులకు ప్రఖ్యాతి గాంచిన చోటు,అతిపెద్ద యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ నిర్మితమవుతున్న తీరు,ఒకవైపు కృష్ణ,మరోవైపు మూసీ నది జలకళ తో అలరారుతున్న మిర్యాలగూడ నియోజకవర్గం జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ,ఆటవీ భూములు కలిగిన ప్రాంతంగా ఉంటుంది. గతంలో నాయకుల అండతో విచ్చలవిడిగా ప్రభుత్వ, ఆటవీ, చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యేవి. ప్రభుత్వ కార్యాలయాలలో ఏ పని జరగాలన్నా, పథకాలు రావాలన్నా దళారీ వ్యవస్థ ఏదేచ్ఛగా కొనసాగేది అనేది బహిరంగ రహస్యమే. సమస్యలపై వచ్చే సామాన్య ప్రజలను అధికారులు ఈసడించుకునేవారు, ప్రతి సమస్యకు దళారులను పరోక్షంగా అధికారులే ప్రోత్సహించి గట్టిగానే దండుకుని పంచుకునేవారన్న ఆరోపణలు వెల్లువెత్తేవి. కానీ సర్కారు మారటం, సామాజిక సేవలతో ప్రజాధరణ పొందిన బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలుపొందడం తో పరిస్థితుల్లో మార్పు కనిపిస్తుంది. మొదటి నుండి విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన ఆయా శాఖలలో ప్రక్షాళన ప్రారంభించారు. నేరుగా తనిఖీలు చేస్తూ అధికారులను సున్నితంగా హెచ్చరిస్తూ, ప్రజా సేవ కోసం కృషి చేయాలని అధికారులను సమయాత్తం చేస్తూ వచ్చారు. ఆపైన ముఖ్యంగా నియోజకవర్గంలో అక్రమ దందాలపై, గంజాయి, జూదం, వ్యభిచారం, గుట్కా, రౌడీయిజం తో సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి వాటిని అరికట్టేందుకు పోలీస్ అధికారులకు భరోసా కల్పించి, ఉక్కు పాదంతో అణిచివేసే ప్రయత్నం దిశగా కొనసాగుతున్నట్లు అనేక అంశాలు వెల్లడవుతున్నాయి. మరోవైపు కబ్జాదారుల పీచమణచి భూములను స్వాధీనం చేసుకుంటూ రెవిన్యూ అధికారుల్లో కదలిక మొదలైంది. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దళారులను ఆశ్రయించవద్దు, నేరుగా తమనే కలవాలంటూ అధికారులతోటి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉన్నారు. నేడు మున్సిపాలిటీ అధికారులు కూడా అదే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ పరిస్థితి జిల్లాలో మరెక్కడా కనిపించకపోగా, బి ఎల్ ఆర్ తన మార్కు పాలన ప్రజలకు అందించేందుకు సిద్ధమయ్యాడన్న చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతుంది. ఇది ఇలాగే కొనసాగితే సామాన్య ప్రజలకు పాలన చేరువై, పథకాలు ప్రజల చెంతకు చేరుతాయన్న భావన వ్యక్తం చేస్తున్నారు. తాను ప్రజా ప్రతినిధిని మాత్రమే కాదని, ప్రజా సేవకుడిని కూడా అని బి ఎల్ ఆర్ రుజువు చేసుకునేందుకు మారుతున్న పరిస్థితులు గోచరిస్తున్నాయని నియోజకవర్గంలో మేధావి వర్గం చర్చించుకుంటుంది.



# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



తిరుమలగిరి జూన్ 19 (ప్రజాజ్యోతి): తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మ0దుల సామేల్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేశారని అన్నారు పేదింటి బిడ్డలకు పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమం కోసం కృషి చేస్తూన్నారని అని చెప్పారు గతంలో ఎన్నికల కోడ్ ఉన్నందున కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఆలస్యమై0దని అన్నారు ఎన్నికల కోడ్ ముగిసినందున నిరుపేదలకు అందాల్సిన ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో అవక తవకలు జరిగితే సహించేది లేదని అన్నారు ,నిరుపేదలకు నేరుగా చెక్కులను అందజేస్తున్నామని ఆయన అన్నారు అరుగ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుగోముల స్నేహలత మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ మండల తహసీల్దార్ ఎంపీడీవో, తోపాటు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమిలాల్ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్ కందుకూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు




# సమిష్టికృషితో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

హాలియా,జూన్19(ప్రజా జ్యోతి) : మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ల సమిష్టి కృషితో హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడిపిస్తామని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలో 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అనుపమ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రోత్సాహంతో హాలియా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశానికి హాజరైన మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,కౌన్సిలర్లు వర్ర వెంకట్ రెడ్డి,దీపావత్ ప్రసాద్ నాయక్ నల్లగొండ సుధాకర్,నల్లబోతు వెంకటయ్య,అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణి,తక్కెళ్లపల్లి ఎల్లమ్మ,కో ఆప్షన్ సభ్యులు చాపల సైదులు మున్సిపల్ మేనేజర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొండ గ్రామంలో చోరీ



తిరుమలగిరి జూన్ 19 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన నెమరుగమ్ముల రామ్మోహన్రావు నిమ్మ తోటను కౌలుకు తీసుకొనిసేద్యం చేస్తున్న గొడుగు యాకస్వామి ఇంటి తాళాలు పగలగొట్టి రెండు తులాల బంగారం టీవీ సెల్ ఫోన్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని తిరుమలగిరి ఎస్ ఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు తెలిపారు బాధితుడు యా బుధవారం ఉదయం ఇంటికి వెళ్లి చూడగా చోరీ జరిగిందని ఫిర్యాదు చేయగా క్లూస్ టీం రప్పించి వివరాలు సేకరించడంతోపాటు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి జూన్ 19 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నాడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జూమ్మిలాల్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూర్య రాములు , జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరిజనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య , నవీన్ హాఫిజ్ తోపాటు పలువురు పాల్గొన్నారు

